# జీవన మాధుర్యం

*ద్వేషాన్ని పరిహరించేది ప్రేమ. నిజమే. కాని, ప్రేమను ? ప్రేమ పరిహ గలదా ? ఇది అలా ఉంచుదాము. ఎవరిది నిజమైన ప్రేమ ? ఎవరి ప్రేమ థమైనది ? అన్నదానిలో స్పర్థ ఎంత మధురమైన భావన ? అయితే ంటిది ఈ ప్రపంచంలో సాధ్యమేనా ?*

---

"వెళ్తావుకదూ!"

క్రిక్కిరిసి ఉన్న కంపార్టుమెంటులో కిందపడడానికి కూడా జాగాలేక, ఊపిరి ఆడక కొట్టుకుపోతున్న సమయంలో కూడా విన్పిస్తున్న స్వరం అది. వెనకనుంచి ఎవరో తోశారు. ఆవెనక మరొకమనిషి కాబోలు అతన్నితోశాడు, "ఉండవయ్యా, నువ్వొకడివి. మాకే నించోడానికైనా స్థలంలేకుండా ఉంటే" అన్నాడు టిక్కెట్టుకొని ఇక్కట్లు పడుతున్న ఆసామి.

"మరేంచెయ్యమంటారు? మీకోసం స్పెషల్‌బోగీ వేయించమంటారా?" అన్నాడు అడుక్కోడానికివచ్చిన గుడ్డి బిచ్చగాడు, అవహేళనగా.

"ఏమో. నీ ఇష్టం. నీతరవాతవాళ్ళమే కదా మేమంతా?" అన్నాడు అతను. చుట్టూ ఉన్నజనం అందులోనే సందుచేసుకుని నవ్వారు.

"వెళ్తావుకదూ! అరుంధతి దగ్గరికి?" త్రుళ్ళిపడ్డాను.

"క్రాసింగట. మరోఅరగంటదాకా కదిలేట్టు లేదు బండి."

నించోలేక మెల్లిగా కిటికీలోంచి దారి చేసుకుని ప్లాట్‌ఫారం మీదికి దిగిపోయాను- కనీసం ఊపిరైనా అందుతుందని.

"కాస్త మంచినీళ్ళు ఇటొస్తే చూడు బాబూ!" కిటికీదగ్గర కూచున్న ఆవిడ మరచెంబు చేత్తోపట్టుకుని ఇటూ అటూ చూస్తూ అంది నన్నుద్దేశించి. నేనూ అటూ ఇటూ చూసి కనుచూపుమేరలో మంచినీళ్ళ వాడు కనిపించకపోవడంచేత, నేనే అందుకున్నాను ఆ మరచెంబు మౌనంగా.

మంచినీళ్ళు తీసుకొచ్చేసరికి ఎదురుట్రైను వచ్చింది. ఇహ రైలు కదుల్తుందని మళ్ళీ కిటికీలోంచే లోపలికిదూరి, నేను ఇందాక నించున్న సందుకోసం చూస్తున్నాను. "కూచో బాబూ! అన్నకు స్థలమియ్యరా" అంది ఇందాక మంచినీళ్ళు పుచ్చుకున్న మహా ఇల్లాలు, తన కొడుకును పక్కకుతోసి. ఆ జాగాలో





# నిద్రపోవాలి మాలతి

ఒదిగి కూచున్నాను. ఈ కలికాలంలోకూడ ఇంకా ధర్మమూ మంచివాళ్ళూ ఉన్నారు కాబోలు!

సంచిలోఉన్న చక్కిలాలపొట్లం వెక్కిరించి వట్టు తగిలింది వేళ్ళకు—ధర్మపన్నాలు వల్లించుకుంటున్న నేను వాలిక్కొరుక్కున్నాను.
అవి అరుంధతికివ్వాలి.

"ఒక్కమారు వెళ్ళుబాబూ!" అంది ఆవిడ. అది ఆజ్ఞ. పసుపూ ఎరుపూ కలిపి నేసిన పట్టుచీరలో సంధ్యా సమయాన్ని స్ఫురింపజేసే స్వచ్ఛతతో, చాముండేశ్వరీ విగ్రహాన్ని తలపింపజేస్తూ ఆవిడ నవ్వినవ్వు నాపాలిట సీతకోసం సౌమిత్రి గీసినగీటు. లోకానికే ఆదర్శమై అమసరణీయమైన ఒక పుణ్యమూర్తి పెట్టిన ఆంక్ష. అది అధికారరోగపూరిత బధిరాంధక శవం వేసిన ఆర్డరుకాదు. ఒక మాతృ మూర్తి తన బిడ్డకు చెందవలసిన అమృతాన్ని పంచి ఇచ్చి ప్రతిగాకోరిన ఒకేఒక చిన్నికోరిక. పరమ కిరాతుడైనా మృత్యువు సన్నిధికి పంపు తున్న శత్రువుమ 'నీ చివరికోరిక ఏమిటని' ప్రశ్నించే ప్రశ్నకు జవాబు.

"ఒక్కమారు అరుంధతిని చూసిరా—నాకళ్ళు పెట్టుకుని."
ఇలా అలమటించిపోతున్న మాతృశ్రీని క్షోభపెడుతున్న ఆ నిందుర్యరాలి మోహం ఎలా చూడను? చూడలేనని ఎలా చెప్పను?

"ఆడదాన్ని అంత పగ ఏమిట్రా నీకు?" అనేది మా అమ్మ.

మ గ వా డి కి మ టు కు రాగద్వేషా లుండవు కాబోలు.

"ఎక్కడిదాకా?"
ఎవరో ప్రశ్నించారు. చెప్పాను. 'అబ్బో. చాలాదూరవేనే!' అని ఆవులించారు. నేను మాటాడలేదు.

"ఒక్కడివే వెళ్తున్నావా? ఏం పనిమీద? మరి మీవాళ్ళను మళ్ళీవచ్చి తీసుకెళ్తావా?" వెయ్యి ప్రశ్నలు.
నసిగాను. నేనొంటిగాణ్ణి. నేనెక్కడుంటే నేమిటి?

"అరుంకతిమాట."గుడిగంటలా హెచ్చరింపు.
నన్ను పలకరించినాయన్ను అడిగాను—రాయపూర్‌లో ఫలానావారిల్లు తెలుసా? అని. నాదగ్గరున్న అడ్రసు చూపించాను.

ఇల్లు తెలీదుకాని ఆవీధి చూపిస్తా నన్నారాయన. వాళ్ళఇంటికి ఆవీధిదాటి వెళ్ళాలట. కంటాబాంజీ స్టేషన్లో టీ తాగి మళ్ళీ రైల్లో కూచున్నాను.

అరుంధతి ఎలా ఉంటుందో? అదికూడా నేనెప్పుడూ ఆలోచించలేదు. నాకు తెలిసిన అరుంధతి ఒక నరరూపరాక్షసి. అమృతభాండం అందిస్తే మృణ్మయపాత్ర అని విసిరివేసిన మూర్ఖురాలు. కోరి వరించిన ఐశ్వర్యాన్ని గ్రహించలేని అజ్ఞాని. అర్థరాత్రి అప్పటి కప్పుడు బియ్యం దంపి చుట్టిన ఈ చక్కిలాలు నామొహంమీద విసిరికొట్టినా కొట్టచ్చు.

ఆవిడ పిచ్చికాకపోతే రసమలాయీ రాజభోగ్ తినే అరుంధతి ఈ పాతకాలపు పిండివంట

## జీవన మాధుర్యం

కోసం మొహం వాచి ఉందా?

రాయపూర్ స్టేషన్‌లో దిగి దిక్కులు చూస్తున్న నాకు— దారి చూపిస్తానన్న తోడి ప్రయాణికుడు తీసుకెళ్ళి అరుంధతి ఇంటి ముందు వదిలాడు.

తలుపు మెల్లిగా తట్టాను. పాతివ్రత్యం పరీక్షించడానికి అగ్నిప్రవేశం చేయమన్నపుడు జనకసుత . ఎట్టి అనుభూతులకు లోనైందో కాని, సామాన్యమానవుడినైన నేను ఒకవృద్ధ మూర్తియందు నాకు గల అభిమానాన్ని రుజువు చేసుకోడానికి—డాంబికంకోసంగాక— నిండుమనసు నొప్పించలేక, వచ్చి నిలబడ్డాను అరుంధతి ఎదుట.

నరకద్వారాల్లా తెరువబడ్డాయి తలుపులు. ఆ తలుపుల వెనుక తన అయిదవతనానికి చిహ్నంగా గాజులు ఘల్లున మోగుతుండగా ప్రత్యక్షమైన పార్వతీదేవిలా మందహాసంతో నిలబడింది, ఆ తలుపులు తెరిచిన జవరాలు. ఈముగ్ధమోహనమూర్తి అరుంధతి కాజాలదు. బహుశః క్షణక్షణానికి ఇంతింతై వామన వటునిలా పెరుగుతున్న నా కోపాగ్నిని శాంతింప జేయవచ్చిన దేవదూత అయిఉండవచ్చు. నేను వీలైనంత సంక్షిప్తంగా నావచ్చినపని వివరించాను.

"లోపలికిరా" అంది ఆవిడ నాకోసమే ఎదురు చూస్తున్నట్టు. అత్తవారింటికి వెళ్ళిన కొత్తకోడలు తన అమ్మంగు తమ్ముని ఆహ్వానించే పిలుపుఅది. స్కూలుకు వెళ్ళిన పసివాడు తిరిగి ఎప్పుడు వస్తాడోఅని ఎదురు చూసిచూసి విసిగి వెనుదిరిగే అంతలో అతడు పరుగున వచ్చినపుడు ఎదురయ్యే స్వాగతం అది.

"అమ్మ కులాసాగా ఉందా? ఎంతగానో బతిమాలాము. ఒక్కదాన్నీ ఈదేశంకాని దేశంలో నాఅన్నవాళ్ళు లేకుండా పడి ఉన్నాను. వచ్చి ఇక్కడ ఉండమంటే రానుగాక రానంది. ఏనాడు తల్లీబిడ్డల్నీ వేరు చేశానో ఈనాడు నాకు అమ్మ ఉండీ లేనిదే అయింది. పోనీలే, తక్కువ నోములునోచి ఎక్కువ ఫలమిమ్మంటే ఎలా వస్తుంది?" అంది అరుంధతి కన్నులనీరు తొణుకుతుండగా.

అరుంధతి మాటలు నేను నమ్మలేదు. ఆమె నటనావైదగ్ధ్యానికి ముగ్ధుడైనమాట నిజం.

తను అంతలోనే తేరుకుని, "లేచి స్నానం చెయ్యి. భోజనంచేద్దువుగాని. నిన్న ఎప్పుడనగా తిన్నావో" అంది.

"ఇప్పుడు అనవసరంగా శ్రమ తీసుకోకండి. నేను వెళ్ళిపోతాను. మీ అమ్మ ఇవి మీకు ఇచ్చి చూసిరమ్మనడం చేత వచ్చాను" అన్నాను- సంచిలో పొట్లంతీస్తూ, ఆ ఇంట్లో ప్రవేశించడానికి నాకుగల అభ్యంతరం సువ్యక్తం చేస్తూ.

"అయితే మా అత్తగారు పనిచెప్పకపోతే వచ్చేవాడివే కాదన్నమాట. ఇంకా అలీబాబా కథలోలాగ ఉప్పుతినని నియమం కూడా పెట్టుకున్నావా? నేను క్రైమ్‌బ్రాంచిలో వాణ్ణి. మారుమాటాడ కుండా పద" అన్నాడు రమణారావు,రంగంలోకి ప్రవేశిస్తూ. ఈ ఇన్స్‌పెక్టర్‌గారి ముందు నాకు నోరు పెగలలేదు.

తలవంచుకుని భోంచేసినా అరుంధతి, వంటింట్లో చేస్తున్న ఏర్పాట్లనుబట్టి వాళ్ళింటో ఒక వారాల కుర్రాడు ఉన్నాడనీ, అతడివంతు అన్నం నాకు పెట్టి, అతడికి మళ్ళీ ఎసరు పెట్టిందనీ గ్రహించుకున్నాను.


# రాంతీర్థ బ్రాహ్మి నూనె

(స్పెషల్ నెం. 1) రిజిస్టర్డు



మలడు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్రపట్టించును.

రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రు. 4/50, చిన్నసీసా: 2/25.

యోగాసన చార్టు సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.

పోస్టేజితో ధర రు. 3/—లు మాత్రమే.

## శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి — 14.





# పూవు మీఅదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన పంప బడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయ బడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW-13) Jullundur City.**

భోజనం చేస్తున్నంతసేపూ క్రైంబ్రాంచి ఇన్స్పెక్టరు నాపక్కనే కూచున్నారు. అరుంధతి ఏవేవో ప్రశ్నలు వేస్తూనే ఉంది. వాటితో పోటీలు పడుతూ ఖాద్యపదార్థాలు నా ఆకులో పడుతూనే ఉన్నాయి. నేను ఉక్కిరిబిక్కిరి అవుతూంటే, "అయ్యయ్యో! అసలు ఏం తినలేదు. అలాఅయితే పద. నీ ఇష్టమైన హోటల్లోనే తిందువుగాని" అంది.

భోజనం అయాక నాకథ సూక్ష్మంగా చెప్పాను. పార్వతీపురం దగ్గరే ఒక పల్లెటూళ్లో ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివాను. తరవాత పై చదువుకు నాన్నగారు ఒప్పుకోలేదు. కాని నేను మొండిగా పార్వతీపురంవచ్చి, అరుంధతి తల్లిగారింట్లో ఒక చిన్నగది తీసుకుని చదువు సాగించాను. అప్పుడేనాన్నగారి దయకు అపాత్రుణ్ణిగా గణింపబడ్డాను. అక్కడే నవ్యనవనీత సమానమైన విందు మనమ్ము ఎటువంటిదో తెలుసుకున్నాను. ఆ గదిలో ఉండగానే గుప్తదానం చేస్తున్న ఒక పుణ్యపురుషుని మూలంగా నెలకు ఏభై రూపాయలు అందుకుంటూ బి. ఏ. డిగ్రీ పుచ్చుకున్నాను.

నేను తనతల్లి ఆస్తికి వారసుణ్ణి కాగలనన్న భయంతో, అరుంధతి అసూయా గ్రస్తురాలై, విషం కురిపిస్తే నేను నిశ్చయంగా సంతోషించి ఉండేవాడిని. నన్ను ఏవిధంగా అయినా వంచించడానికి ప్రయత్నిస్తే ఆమాయా జాలంనుండి తప్పించుకుని అలవోకగా నవ్వి అవనతముఖి అయిన అరుంధతిని చూసి ఆనందించి ఉండేవాడిని.

"అదృష్టవంతుడివి తమ్ముడూ! నేను పరితపించిపోతున్న అమ్మ నీకు అనాయాసంగా లభ్యమైంది" అంది అరుంధతి. కాంప్కాట్ వేసింది కొంచెంసేపు విశ్రాంతి తీసుకోమని. నేను వెంటనే వెళ్ళిపోవాలన్నాను. "అదేం కుదరదు. కనీసం రెండురోజులైనా ఇక్కడ ఉండందే కదలడానికి వీల్లేదు. కాదూ కూడదని నువ్వు బయల్దేరితే మీ బావగారు పోలీసుల్ని పంపించి వెనక్కు లాక్కొస్తానని చెప్పమన్నారు" అంది.

"అమ్మ అక్కడ ఎలా ఉంది? ధాన్యం సరిగ్గా వస్తున్నాయా? రైతులు పేచీలు పెట్టడంలేదుకదా? అన్నీ చూసుకోగల ఓపిక అమ్మకుందా?"—అరుంధతి పదేపదే తల్లిని గురించి ప్రశ్నించసాగింది.

"ఆవిడకసలు నేను సహాయం చేస్తానన్నా చెయ్యనివ్వదు" అన్నాను.

ఆవిడ నాకు ఒక ఉపదేశం ఇచ్చింది— "నాయనా! పెద్దదాన్నీ, చేసుకోగలదాన్నీ. నాకు దైవ సహాయముంది. మరే సహాయమూ అక్కర్లేదు కూడాను. రేప్పొద్దున్న నీపెళ్ళాం వచ్చినపుడు దాన్ని ఏడిపించకు. అదే నే చెప్పగల ముక్క" అంది.

చెప్పే శాక అనుకున్నాను — అరుంధతి



పారవశ్యం చిత్రం—జి. ఎస్. కొండయ్య (అనంతపురం)

కెందుకూ ఈమాట? రమణారావు మటుకు వెంటనే అందుకున్నాడు. "భేషయినముక్క సెలవిచ్చారోయ్ మీఅమ్మ. కాని ఈఆడజాతి ఉంది చూశావూ, మనం వద్దన్నా వినకుండా వాళ్లే ఏడుస్తారు. ఉదాహరణకు మీ అక్క ఉందా? చెట్టంత మొగవాణ్ణి నేనున్నానా? అయినా ఇంట్లో మనుషుల్లేరు,అమ్మ రమ్మంటే రాదు అని ఏడుస్తుంది. తెగించి ఆవిణ్ణి తీసుకొస్తేనేమో..." "చాల్లెండి" అంది అరుంధతి విప్రలబ్ధవలె, కోపానికీ తాపానికీ మధ్యగల భావవిన్యాసంతో. "మగాకరైతే నిజమనుకుంటారు."

"అయ్యో ఖర్మమా! అసత్యం అనుకోడూ, నువ్వలాఅంటే" అన్నాడు రమణారావు విస్తుపోతూ.

అరుంధతి మారు చెప్పలేదు.

"అదృష్టహీనుడికి నవరత్నాలతో నిండిన కూష్మాండం వట్టి గుమ్మడికాయగానే కనిపిస్తుంది" అన్నాను కసిగా.

"అలాగనకోయ్. ఆవిడను నువ్వు పూర్తిగా ఎరగవు" అన్నాడు రమణారావు సీరియస్గా.

మొదట వాళ్ళు ఇక్కడ కొత్తగా కాపురం పెట్టిన రోజుల్లో ఆవిడ ఇక్కడికి వచ్చింది. అప్పట్లో ఇల్లు చిన్నది తీసుకున్నాడు. అతడి ఉద్యోగమూ చిన్నదే. మారుక్కదారులింట పుట్టి జమీందారుల మెట్టిన అరుంధతి తల్లి ఆ ఇంట్లో ఉండలేకపోవడంలో ఆశ్చర్యంలేదు.

"పెద్దఇల్లు ఒకటి చూడు, కొనేద్దాం" అందావిడ.

రమణారావు అంగీకరించలేదు. "నాటకంలో వేషంవేసినట్టు ఇవాళ మీరొక పెద్దఇల్లు కొనేస్తే నాకు దానిపన్ను కట్టుకునే తాహతు కూడా లేదు. లాటరీలో కారొస్తే పెట్రోలొస్తుందా? పుణ్యానికి పిడికెడు బిచ్చం పెడతారుకాని ఎవరైనా పంచభక్ష్య పరమాన్నాలతో విందులు చేయరు. నాకు చేతనైనంత నేనుచేస్తాను. సర్దుకోండి"-అన్నాడు. ఈమాట పౌరుషవంతురాలైన అత్తగారికి రుచించలేదు. పాలకడలిలో పుట్టిన సిరికి చెల్లెలై చెలగిన తనకు సర్దుకోవలసిన ఖర్మమేమిటి? అల్లుడు వాడు కనక ఆమాట అన్నాడు. ఇవాళ ఈ విషయం అయింది. రేపు మరోవిషయం కావచ్చు. ఆవిడ ఆరోజే ప్రయాణమై జననితో సమానమైన జన్మభూమి చేరుకుంది. పుట్టినగడ్డమీదే మట్టి అయిపోవడానికే నిశ్చయం చేసుకుంది.

నేను ఈకథనం నమ్మలేకపోయాను. ఆవిడ అంతటి మూర్ఖురాలా—తాహతుకు మించిన పరుగులు తీయమని కోరడానికి? ఆవిడ అటువంటిదికాదు. నేను ఆవిడను అయిదేళ్ళుగా చూస్తున్నాను.

"నేను ఇరవై ఏళ్ళుగా చూస్తున్నాను ఆవిడను. నా అన్నవాళ్ళు లేరు నీకు. ఆవిడ పట్టెడన్నం పెడితే దయాసముద్రురా లనుకుంటున్నావు. కూరలసంచీ చేతికిచ్చి నిన్ను బజారుకు తరమలేదు కనక, ఒరుల నొప్పించ నిచ్ఛగించని సహృదయ అనుకుంటావు. అంతేనా నీకు తెలిసింది?"

నా హృదయం భగ్నమయింది. "అన్నమంతా పట్టి చూడక్కర్లేదు లెండి" అన్నాను, రోషంగా.


రమణారావు చిత్రంగా నవ్వాడు. "నేనొక కథ చెబుతాను వింటావూ?" నేను, కథలు చెప్తే వింటూ కూచోడానికి కాదు ఇక్కడికి వచ్చింది.పురాణాలు కోట్ చేసినంతమాత్రాన తప్పులు ఒప్పులైపోవు. అయినా నేను మాటాడలేదు.

రమణారావు నాజవాబుకోసం ఎదురు చూడనూలేదు. "మా ఊళ్ళోనలుడికీ, భీముడికీ

దీటురాగల వంటవాడొకడుండేవాడు. మా ఇంట్లో అప్పట్లో పూటకు మూడు బంతులు లేచేవి. మొదటిబంతి కుర్రకారంతా కూచునే వాళ్ళు.మాకు మీదవరస అన్నం గోడనేసికొడితే మేకుల్లా నిలబడేవి మెతుకులు. రెండోవరస మొగవాళ్ళయిన పెద్దవారికి అంటే మా నాన్నగారికి—మధ్యవరస అన్నం సమపాళంగా ఉండేది. ఆఖరిబంతి ఆడవాళ్ళకు అడుగు పెచ్చులు—దొరకజ్జాయం. భోజనాలయాక అందరం సావిట్లో కూచుని తన్నుకునేవాళ్లం—అన్నం ఉడకలేదని మేం, ఫస్ట్‌గా ఉందని నాన్న గారూ, మాడిందని అమ్మా. మొత్తమ్మీద అన్నం గిన్నెలో రహస్యంమటుకు మాకొకంతటి గ్నానీ పట్టుబడలేదు.''

''మీకు తెలుసు కాబోలు'' అన్నాను మృదువుగానే.

''లేదోయ్ భగవాన్లూ! అందుకే ఇంగ్లీషు

Ram Son 1/61 (Excellent)


# జీవన మాధుర్యం

వాడూ ఏ ప్రశ్నకయినా రెండు వేపులుంటాయి అన్నాడు. ఒకే చెట్టుకాసినా ఒక కాయలా మరోకాయ ఉండదు. ఒక తల్లికి పుట్టిన ఎలుగురు పిల్లలూ నాలుగు రకాలుగా ఉంటారని నీకూ తెలుసుకదా! అమ్మ అయినా,నువ్వైనా, నేనైనా మార్పు సహజం. సర్దుబాటువిడుపూ ఉండాలి దేనికైనా.''

''అయితే నేరస్థుణ్ని నేరస్థుడు అన కూడదన్నమాట.''

రమణారావు వాచీ చూసుకొని పులివేషం లాటి మేకప్ మొదలుపెట్టాడు—స్టేషన్‌కు వెళ్ళడానికి.

''నేరం ఒకమారు చేసినవాడు మనిషైతే మళ్ళీ అదేనేరం చెయ్యడు అంటున్నాను. అందుకేగదా మనపెద్దలంతా అనుభవం అని కొట్టుకుపోవడం.''

''సరేలెండి. చిన్నవాణ్ణిచేసి అతనిదగ్గరే మీ ప్రతిభఅంతా'' అంది అరుంధతి ఎత్తి పొడుపుగా.

''అదీ. చిన్నవాడు కదా అని నాలుగు నీతి వాక్యాలు నేర్పబోతే మీ తమ్ముణ్ణి నేనేదో మీదపడి కొట్టేస్తున్నట్లు ఇదయిపోతావేం? నాషూస్ పట్టుకురా. మళ్ళీ సాయంత్రందాకా కనిపించను''అన్నాడు రమణారావు బెల్టుపెట్టుకుంటూ.

నాకిది ఎమ్. ఏ. క్లాస్‌గా, లాజిక్‌చేసే మాజిక్‌గా కనిపించింది. దొంగైనా తన్ను తాను సమర్థించుకోగలడు. నోరుంటే తల కాస్తుంది మరి.

''ఒక్కమాట జ్ఞాపకం ఉంచుకో శ్రీపతీ! ఓల్డ్ ఆర్డర్‌మస్ట్ గివ్ ప్లేస్ టు ది న్యూఆర్డర్; అండ్ ది న్యూఆర్డర్ కెన్‌నెవర్ ఎడాప్ట్ ఇట్‌సెల్ఫ్ టు ది ఓల్డ్. పాతవాళ్ళను కొత్తతరం గౌరవిస్తుందికాని అనుసరించదు.''

రమణారావు వెళ్ళినవేపుచూస్తూ పడుకున్నాను. సూర్యుని ఆవరించుకున్న నల్లని మేఘాన్ని అధిగమించి సూర్యకిరణం ఏడు రంగుల్లో ప్రతిఫలిస్తోంది.

మనుషుల్లో మార్పు సహజమైతే అమ్మ మారదా?నిజంగా అమ్మకంత పట్టుదలా? అసలు ఇందులో నేరస్థులెవరు? ''అమ్మ, అమ్మ'' అని పలవరిస్తోంది అరుంధతి ఇక్కడ. అక్కడ అమ్మ, ''అరుంధతి, అరుంధతి'' అని తపిస్తోంది. రమణారావేమీ అక్రమవర్తనుడు కాదు.అయిదేళ్ళనుంచీ చూస్తున్న నేను అమ్మకు అరుంధతికన్నా ఆస్తి ఎక్కువకాదని నిశ్చయంగా చెప్పగలను. ఈ చిక్కులనే కాబోలు భవబంధాలంటారు. వాళ్లన్న రెండు రోజులూ ఉండికాని నేను అక్కణ్ణించి కదల్లేదు. ఈ దంపతులకు నాయందుకలిగిన అవ్యాజాను రాగానికి కారణం నాకు అర్థంకాలేదు. అది అనురాగమవునా కాదా అన్న సందేహం ఏనాడో అంతరించిపోయింది. అందుకే వారిమాట కొట్టివేయ లేకపోయాను-ఉద్యోగార్థినై వెళ్తూ కూడా.

అరుంధతి అమ్మ సుగుణాలన్నీ పుణికి పుచ్చుకుందేమో నేను బయల్దేరిన రోజున పండుగంత హడావుడి చేసింది. రెడీమేడ్ డ్రెస్ తెప్పించి నేను తొడుక్కున్నదాకా ఒప్పుకోలేదు. చేతిసంచితో రైలుదిగిన నేను ఇంతభారంతో ఎక్కలేనేమో అనిపించింది.

''వస్తానమ్మా''అన్నాను,రిక్షా ఎక్కబోతూ తలవంచుకుని.

ఇరవయ్యో శతాబ్దపు నాగరికత వంటబట్టి రెండు చేతులూ జోడించడం కూడా అసభ్యంగా పరిగణింపబడిన కాలేజీలో చదవకపోతే ఆమె పాదాలు స్పృశించి ఉండేవాణ్ణి—తన యందు నేను పెంచుకున్న దురభిప్రాయానికి ప్రతిగా.

''కనీసం నువ్వైనా అప్పుడప్పుడు వచ్చి కనిపిస్తూ ఉండు తమ్ముడూ!'' అంటూ కళ్ళనీళ్ళతో సాగనంపిన అరుంధతి ఋణం సప్తజన్మలెత్తినా తీర్చలేనేమో అనిపించింది.

రైలెక్కుతూంటే రమణారావు ఒక ఉత్తరం ఇచ్చాడు—దానిమీదఉన్న అడ్రసుకు వెళ్తే, తప్పకుండా ఉద్యోగం దొరుకుతుందని. ''నా ఫ్రెండు నామాట తీసెయ్యడు''అన్నాడు రమణారావు. ఆ ఉత్తరం వ్రాసిన చెయ్యి నాకు సుపరిచితం.

ఏ అజ్ఞాతవ్యక్తి అయితే ప్రిన్స్‌పాల్ పేరున ప్రతినెలా ఏభై రూపాయలుపంపి, దాన్ని ఉపయోగించడంలో తుది నిర్ణయం ప్రిన్స్‌పాల్‌కే వదిలి పరోక్షంగా నాచదువుకు సహాయం చేశారో ఆ వ్యక్తిదే ఆహస్తం. అమాత్రం నేను పోల్చుకోలేకపోతే ఇంతవరకూ నేను చదివిన చదువంతా వృథా.

తీసినకొద్దీ ఊరే నీటిజలవంటిది-అరుంధతీ రమణారావులకూ నాకూ మధ్యగల అనుబంధం అనుకున్నాను, ఉత్తరం మడిచి జేబులో పెట్టుకుంటూ. ★